**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.26-03-2014న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/267- విజయవాడ నగర పరిధిలో మెస్సర్స్. రిలయన్స్ జియో ఇన్ఫో కం. లిమిటెడ్ వారు 49.203 కి.మీటర్ల పొడవున ఆప్టికల్ ఫైబరు కేబుల్ HDD పద్ధతిపై ట్రెంచ్ లెస్ టెక్నాలజీ ద్వారా వేయుటకు అనుమతి ఇవ్వవలసినదిగా కోరియున్నారు.

ఈ పనిని చేపట్టుటకు 200mm డయా బోరును OFC కేబులు వేయుటకు HDD పద్ధతిపై ట్రెంచ్‌లెస్ టెక్నాలజీ ద్వారా వేయవలసివున్నది మరియు 1.50m x 1.50m x 1.80m సైజు గల పిట్లును 150m కి ఒకటి చొప్పున వేయవలిసివున్నది.

కమీషనరు గారి ఆదేశముల ప్రకారము మరియు పూర్వపు స్థాయీ సంఘము 1) తీర్మానం నెం.276, తేది.04-03-2011; 2) తీర్మానం నెం 314, తేది.07-03-2011 మరియు కమీషనరు ఉత్తర్వుల తేది.CE-110360/2011, తేది. 28-04-2011 ప్రకారము ఈ క్రింద చూపిన విధముగా రెస్టోరేషన్ ఛార్జీలు వసూలు చేయుటకు అంచనాలు తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | వివరము | రేటు | మొత్తము (రూ.) |
|---|---|---|---|
| 1 (a) | 200mm dia సైజు బోరు రెస్టోరేషన్ ఛార్జీలు 49.203 KM కు గాను | మీటరుకు రూ.91.83లు (మునిసిపల్ కార్పోరేషన్ వారి రేటు ప్రకారము) | 45,18,406.00 |
| (b) | బి.టి. లేదా సి.సి. రోడ్డు పునరుద్ధరణ చార్జీలు (1.50 x 1.50 x 1.80mts. depth) 337 పిట్లుకుగాను | ఒక్కొక్క పిట్‌కు Rs. 8421.00/- per pit (మునిసిపల్ కార్పోరేషన్ వారి రేటు ప్రకారము) | 28,37,877.00 |
| | **రెస్టోరేషన్ ఛార్జీలు, బోరు మరియు పిట్లు** (బోరు 49.203 కి.మీటర్లు + పిట్లు 337 నెంబర్లు) | | **73,56,283.00** |
| 2 | ఆక్రమణ ఛార్జీలు ( **వే లీవ్ చార్జీలు** ) పైన తెలిపిన రెస్టోరేషన్ ఛార్జీలపై 5% చొప్పున **1 సంవత్సరమునకు** వసూలు చేయవలసిన మొత్తం | (7356283 x 5% x 1 సం.నకు) | 3,67,814.00 |
| 3 | ఆక్రమణ చార్జీలు ( **వే లీవ్ చార్జీలు** ) పైన తెలిపిన రెస్టోరేషన్ ఛార్జీల పై 5% చొప్పున **10 సంవత్సరములకు** వసూలు చేయవలసిన మొత్తం | (7356283 x 5% x 10 సం.లకు) | 36,78,140.00 |

పైన తెలిపిన అంచనాల ప్రకారము రిలయన్స్ జియో ఇన్ఫో కం. లిమిటెడ్ వారి నుంచి రెస్టోరేషన్ ఛార్జీలతో కలిపి, వే లీవ్ చార్జీలు వసూలు చేయవలసియున్నది.

కమీషనరు గారి ఉత్తర్వుల ప్రకారము రెస్టోరేషన్ చార్జీలు మరియు 10 సంవత్సరములకు వే లీవ్ చార్జీలు కలిపి వసూలు చేయవలసియున్నది.

పైన తెలిపిన విధముగా రెస్టోరేషన్ చార్జీలు మరియు వే లీవ్ చార్జీలు కలిపి వసూలు చేయుటకు మరియు వే లీవ్ చార్జీల కాల పరిమితిని నిర్ణయించుటకు కౌన్సిలు వారి అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచన చదవటమైనది. **(Rc.CE-152129/2014)**

2/268 - విజయవాడ నగరపాలక సంస్థలో మార్కెట్టు అండర్ గ్రౌండు డ్రైయినేజి పథకము, హెచ్.బి కాలనీ మరియు కాబేళా అండర్ గ్రౌండు డ్రైయినేజి పథకములో భాగంగా నైనవరం గేటు వద్ద రైల్వే ట్రాక్ క్రింద పుష్ త్రో పద్ధతిలో 1000 యమ్.యమ్ వ్యాసము కేసింగ్ ఎమ్.ఎస్ పైపు ద్వారా 600 యమ్.యమ్ వ్యాసము గల రెండు డి.ఐ కె 9 సివరేజి పంపింగ్ మెయిన్లు 13 వ ఆర్థిక కమీషన్ నిధులతో 2011-12 సం.నకు గాను ఏర్పాటు చేయుటకు కౌన్సిల్ రిజల్యూషన్ నెం.78, తేది.11-07-2011 నందు ఆమోదించినారు. కమీషనరు మరియు డైరక్టరు మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ మె.మో నెం.6267/ 13 వ ఆర్థిక కమీషన్ / 2010-11 / H1/ 200, తేది.05-08-2011 నందు కూడా పరిపాలన ఆమోదము తెలిపినారు.

పైన తెలిపిన పనులు చేపట్టుటకు దక్షిణ మధ్య రైల్వే సంస్థ వారికి వే లీవ్ ఛార్జీలు, సూపర్ విజన్ ఛార్జీలు, నిమిత్తం రూ.1,32,76,165 చెల్లించవలసినదిగా వారి లేఖ నెం.B / W 277-II / WL / Locoshed / Land, తేది.04-07-2013 నందు ఈ క్రింది విధముగా తెలియపరిచినారు.

| | | |
|---|---|---|
| వే లీవ్ ఛార్జీలు మరియు సూపర్‌విజన్ ఛార్జీలు | | |
| నిమిత్తం (2 x 71,81,446) | - | రూ. 1,43,62,892.00 |
| సర్వీస్ టాక్స్ @ 12.36% | - | రూ. 17,75,253.00 |
| ఇంతకుమునుపు రైల్వే వారికి చెల్లించిన మొత్తము | - | రూ.(-) 28,61,980.00 |
| రైల్వే వారికి చెల్లించవలసిన మొత్తం | | రూ. 1,32,76,165.00 |

కావున నైనవరం గేటు వద్ద రైల్వే లైన్లు క్రిందుగా, మార్కెట్ ఏరియా మరియు హౌసింగ్ బోర్డు, కబేళా అండర్ గ్రౌండు డ్రైయినేజి నిమిత్తము రెండు 600 యమ్.యమ్ వ్యాసము గల డి.ఐ కె 9 సివరేజి పంపింగ్ మెయిన్లు 1000 యమ్.యమ్. వ్యాసము గల యమ్.యస్. కేసింగ్ పైపు ద్వారా పుష్ త్రో పద్ధతి లో ఏర్పాటు చేయుటకు రైల్వే వారి అనుమతి కొరకు సినియర్ డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే విజయవాడ వారికి రూ.1,32,76,165/-లు చెల్లించుటకు కౌన్సిల్ వారి పరిపాలన ఆమోదము కోరడమైనది. (ఆర్.సి.ఇ6-10196 / 2006)

3/269 - విజయవాడ నగరపాలక సంస్థ జక్కంపూడి నందు JNNURM -BSUP పథకం ద్వారా ఫేజ్.1 మరియు 2 లననుసరించి సుమారు 8608 ఇండ్లను G+3 పద్ధతిలో నిర్మాణము చేపట్టుట జరిగినది. వారికి మౌళిక సదుపాయములైన నీరు, భూగర్భ డ్రైనేజి తదితరములను ప్రాజెక్టులో పొందుపరచిన విధముగా కల్పించవలసి యున్నది.

అందులకుగాను విజయవాడ నగరపాలక సంస్థ హెడ్ వాటర్ వర్క్సు నుండి జక్కంపూడి జె.యన్.యన్.యు.ఆర్.యం. హౌసింగ్ కాలనీకి నీటి సరఫరా చేయు నిమిత్తము 450mm dia DI pipe line with 1000 mm dia MS casing pipe line వేయుటకు అంచనాలు తయారు చేయుట జరిగినది. సదరు పనిని పూర్తి గావించుటకు మధ్యలో రైల్వే లైను అడ్డముగా ఉన్నందున అనుమతి కొరకు రైల్వే శాఖ వారిని కోరగా, వారు సదరు పనిని పూర్తి చేసుకొనుటకు అనుమతించుటకు డివిజనల్ రైల్వే మేనేజరు వారి లేఖ నెం.B/W.277.II/WL Loco shed/Land, dt. 4.7.13 ద్వార వే లీవు చార్జీలు, సర్వీసు ట్యాక్సు, రీలొకేషన్ చార్జీలు మరియు సూపర్‌విజన్ చార్జీలు నిమిత్తము మొత్తము వెరశి రూ.1,15,65,091/-లను చెల్లించి ఒప్పందము కుదుర్చుకున్న పిదప అనుమతులు మంజూరు చేయగలమని తెలిపియున్నారు. అందుపై రైల్వే శాఖ వారితో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుట జరిగినది. యిందులో భాగంగా డ్రాఫ్టు అగ్రిమెంటును ది.2-4-2013న పంపుట జరిగినది.

Sr. Divisional Engineer / Co-ord, S.C.Railways వారి లేఖ నెం.B/W-77/IIWL/VMC/LOCOSHED/land, dt.19-2-2014 ద్వారా తెలియపరచిన అంచనాలు మొత్తము రైల్వే శాఖకు వెంటనే చెల్లించి అగ్రిమెంటు కుదుర్చుకొనమని కోరియున్నారు. లేనియెడల సదరు పని అవసరత లేదని భావించి ఫైలుపై తదుపరి చర్యలు ముగించగలమని నోటీసు కూడా యిచ్చియున్నారు.

పై విషయము దృష్ట్యా బలహీన వర్గముల వారికి JNNURM-BSUP పథకం ద్వారా నిర్మించబడిన గృహ సముదాయములకు సురక్షిత మంచి నీటిని సరఫరా చేయుటకు నిర్ణయించబడిన ఈ పని రైలు పట్టాల యిరు ప్రక్కల యిప్పటికే పూర్తిగావించబడినది. కేవలము రైలు పట్టాల క్రింది పని మాత్రమే పెండింగులో ఉన్నది. మరియు రానున్న వేసవి కాలమును దృష్టిలో ఉంచుకొని ఈ పనిని

వెంటనే పూర్తి గావించవలసిన అవసరము కూడా ఎంతో ఉన్నది. కావున వేలీవు చార్జీలు, సర్వీసు ట్యాక్సు, రీలొకేషన్ చార్జీలు మరియు సూపర్‌విజన్ చార్జీలు నిమిత్తము మొత్తము వెరశి రూ.1,15,65,091/- లను నగరపాలక సంస్థ జనరల్ ఫండ్సు నుండి చెల్లించవలసియున్నది. సదరు ఖర్చు మొత్తమును JNNURM-BSUP పథకంలో భరించవలసిన స్థానిక సంస్థల వాటా క్రింద ఖర్చును భరించవలెను.

కావున పైన తెలిపిన రూ.1,15,65,091/-లను నగరపాలక సంస్థ జనరల్ ఫండ్సు నుండి జక్కంపూడి హౌసింగు కాలనికి నీటి సరఫరా పంపింగ్ మెయిన్ రైల్వే లైను క్రాసింగ్ కొరకు వే లీవు చార్జీలు, సర్వీసు ట్యాక్సు, రీలొకేషన్ చార్జీలు మరియు సూపర్‌విజన్ చార్జీలు నిమిత్తము రైల్వే శాఖకు చెల్లించుటకు అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.E6-111314 / 2008).

4/270 - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Rt. No.315 Housing (U&IA) Dept., Dt.20-12-2006 ల్ద్వారా కృష్ణా నది మరియు బుడమేరు వరద భాదితుల పునరావాసము నిమిత్తము JNNURM-BSUP క్రింద 15,000 గృహములను నిర్మించుటకు మరియు మౌళిక సదుపాయముల కల్పనలతో కలిపి మొత్తం అంచనాలు రూ.258.74 కోట్లకు ప్రాజెక్టు మంజూరు చేయుట జరిగినది. ఈ ప్రాజెక్టు నందు గృహము ఒక్కింటికి రూ.1,32,000/-లుగా నిర్ధారించబడినది. ప్రారంభంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణశాఖవారు ఈ ప్రాజెక్టును చేపట్టుట జరిగినది. తదుపరి ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ శాఖ నుండి ప్రభుత్వ ఉత్తర్వులు నెం. G.O.Rt.No. 903 MA & UD (UBS) Dept., Dt.17-07-2007 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు మొత్తం ప్రాజెక్టును బదిలీ చేయుట జరిగినది. ఈ బదిలీ జరుగు సమయమునకు 1056 గృహ నిర్మాణములను APSHCL వారు చేపట్టి యున్నందున మిగిలిన 14,044 గృహ నిర్మాణపు భాద్యత పై ఉత్తర్వుల ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థకు బదలాయించుట జరిగినది.

ఈ ప్రాజెక్టు అంచనాలు మొదట 2006-07 సంవత్సరపు SSR రేట్లతో పరిపాలన అనుమతులు మంజూరు చేయుట జరిగినది. తదుపరి స్థలము ఒకేచోట లభ్యము కాక వివిధ ప్రాంతములలో నిర్మాణములు చేపట్టినందున పనులు ప్రారంబించునాటికి ఉన్న SSR రేట్లతో అంచనాలు తయారు చేయుటవలన, అంచనాలలో పొందుపరచిన Statutory provisions ( VAT, L.Cess etc.,), టెండరు పర్సంటేజ్ మరియు ప్రాంతమును బట్టి బేస్‌మెంటు లెవల్స్ ఎత్తు పెంచుట వలన నిర్మాణ వ్యయము పెరిగినందున సదరు విషయమును ప్రభుత్వమువారికి నివేదించినందున ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No. 232, MA & UD (UBS) Dept., dt. 11-02-2009 ద్వారా గృహ నిర్మాణము ఒక్కింటికి గృహములు 8216లకు రూ. 2,08,500/-, గృహములు 1152 లకు రూ.1,57,868/- మరియు గృహములు 5632 లకు రూ. 1,92,000/-, మరియు మౌళిక సదుపాయముల కల్పన వ్యయాన్ని పెంచుచు, enhanced Unit cost అనుమతించడమైనది. ఈ ప్రాజెక్టుకు రూ.341.42 Cr. నుండి Rs.372.90 Cr. కు పెంచుచూ పరిపాలనా అనుమవతులు ఇచ్చుట జరిగినది.

G.O.No.232 ప్రకారము పెంచిన నిర్మాణ వ్యయం కంటే, నిర్మాణము పూర్తిఅగు సమయానికి యూనిట్ నిర్మాణ వ్యయం పెరుగుట వలన ప్రాజెక్టు కాస్టును కూడా సవరించవలసిన ఆవశ్యకత ఏర్పడినది. దీనిపై JNNURM ప్రాజెక్టుకు నోడల్ ఏజన్సీ అయిన APUFIDC, Hyderabad వారిని సంప్రదించగా 15000 గృహముల ప్రాజెక్టులో నిర్మాణము చేపట్టిన 13,760 ఇళ్లకు మాత్రమే రివైజుడు DPR తయారుచేసి సమర్పించవలసినదిగా తెలియచేసి యున్నారు. పై ఉదహరించిన విషయములన్ని పరిగణనలోనికి తీసుకొనుట వలన నిర్మాణ వ్యయం మరల పెరిగినందున అంచనాలను సవరించబడిన సమగ్ర నివేధిక రూ.372.92 కోట్లకు (13,760 చేపట్టిన గృహములకు మాత్రమే) తయారుచేసి ది.07-01-2014 న ప్రభుత్వం వారికి సమర్పించడమైనది.

ప్రభుత్వము వారు మొదటిగా యూనిట్ ధర పెంచిన క్రమములో తదుగుణంగా లబ్దిదారుని వాటాను 30% గా పెంచి యుండలేదు. దీనిపై ది.07-01-2014న ప్రిన్స్‌పల్ సెక్రటరీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు నందు జరిగిన JNNURM సమీక్ష సమావేశంలో ఈ విషయాన్ని ప్రస్తావించిన సందర్బంలో పెరిగిన నిర్మాణ వ్యయం ననుసరించి యూనిట్ కాస్ట్‌పై 30% లబ్దిదారుని వాటా నిర్ణయించుకొనుటకు నగరపాలక సంస్థ తగు నిర్ణయము తీసుకొనుటకు అవకాశము కల్గియున్నదని తెలియచేయుట జరిగినది. అందుపై లబ్దిదారుని వాటా 30% అనగా రూ.40,000/- నుండి రూ.66,000/- (యూనిట్ కాస్ట్ సరాసరి రూ.2.21 లక్షలు)గా పెంచుట కౌన్సిల్ వారికి నివేదించగా,

కౌన్సిల్ వారి తీర్మానము నెం.1/237, తేది 23-01-2014 ద్వారా సదరు ప్రతిపాదనను అమోదించియున్నారు. ఇదే విషయమును ప్రభుత్వము వారికి నివేదించుట జరిగినది.

ఆందుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పట్టణాభివృద్ధి (UBS) డిపార్టుమెంటు, హైదరాబాదు వారు మెమో.నెం.1126/UBS/2014,MAUD, Dt.22-02-2014 ఉత్తర్వుల ద్వారా సవరించబడిన ప్రాజెక్ట్ అంచనాలకు రివైజ్డు పరిపాలన మంజూరు ఇచ్చుట జరిగినది మరియు క్రింద తెలియచేయబడినట్లు ఆర్థిక వ్యయము సర్దుబాటు క్రమము సమకూర్చియున్నారు.

**సవరించబడిన అంచనాల ప్రకారం ఆర్థిక వ్యయం సర్దుబాటు క్రమము (FUNDING PATTERN)**

| Sl No | No. of DUs | Component | Total Project cost in Cr. | Financial pattern Rs. in Cr. | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | GoI share | AP State Share | ULB Share | Benif. Share | Total |
| 1 | 13760 | Houses | 304.10 | 90.82 | 97.57 | 48.12 | 67.59 | 304.10 |
| | | Infra | 68.80 | 27.86 | 17.69 | 23.25 | 0.00 | 68.80 |
| | | **Total** | **372.90** | **118.68** | **115.26** | **71.37** | **67.59** | **372.90** |

కావున ప్రభుత్వము వారు జారీ చేసిన మెమో.నెం.1126/UBS/2014,MAUD, Dt.22-02-2014 ఉత్తర్వుల ద్వారా సవరించబడిన ప్రాజెక్ట్ అంచనాలకు పరిపాలన అనుమతి ఉత్తర్వులను రికార్డు చేయు నిమిత్తము ఆఫీసు వారు చేయు సూచన చదవడమైనది.
(Rc.E12-10196 / 2006)

5/271- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3, అసిస్టెంట్ ఇంజనీరు-5 సెక్షను పరిధిలో నీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసుల నిర్వహణ కొరకు మరియు మరమ్మత్తుల కొరకు ఈ క్రింది తెలిపిన విధముగా కాంట్రాక్టు వర్కర్ల సేవలు అవసరమై వున్నది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | 01-04-2014 నుండి 31-03-2015 వరకు | దినమునకు నిర్ణయించ బడిన వేతనము | అంచనా మొత్తము రూ. పై. |
|---|---|---|---|---|---|
| 1 | III | వాటర్ సప్లై అండ్ యు.జి.డి. వర్కర్లు (అన్-స్కిల్డ్) 365 దినములు | 49 మంది | 257.70 | 46,08,965.00 |
| 2 | | ఇ.యస్.ఐ. @ 4.75% | | | 2,18,926.00 |
| 3 | | లేబర్ సెస్ 1% | | | 46,090.00 |
| 4 | | ప్రావిడెంట్ ఫండ్ 13.61% | | | 6,08,537.00 |
| | | | | | **54,82,517.00** |
| | | **మొత్తము** | | | **54.83 లక్షలు** |

కావలసిన మొత్తము రూ.54,82,517.00 = రూ.54.83 లక్షలు

పైన తెలుపబడిన కాంట్రాక్టు వర్కర్ల మంజూరు ది.31-03-2014 తేదీతో ముగియుచున్నందున, నీటి సరఫరా మరియు భూగర్భ మురుగు నీటి పారుదల నిర్వహణ మరియు మరమ్మత్తుల కొరకు కాంట్రాక్టు వర్కర్ల వేతనములు ది.01-04-2014 నుండి 31-03-2015 వరకు సుమారు రూ.54.83 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు వ్యయము రూ.54.83 లక్షలు మంజూరు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఇ.ఇ-III-114582/2014)

6/272- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-3, అసిస్టెంట్ ఇంజనీరు-6 సెక్షను పరిధిలో నీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసుల నిర్వహణ కొరకు మరియు మరమ్మత్తుల కొరకు ఈ క్రింది తెలిపిన విధముగా కాంట్రాక్టు వర్కర్ల సేవలు అవసరమై వున్నది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | 01-04-2014 నుండి 31-03-2015 వరకు | దినమునకు నిర్ణయించ బడిన వేతనము | అంచనా మొత్తము రూ. పై. |
|---|---|---|---|---|---|
| 1 | III | వాటర్ సప్లై అండ్ యు.జి.డి. వర్కర్లు (అన్-స్కిల్డ్) 365 దినములు | 58 మంది | 257.70 | 54,55,509.00 |
| 2 | | ఇ.యస్.ఐ. @ 4.75% | | | 2,59,137.00 |
| 3 | | లేబర్ సెస్ 1% | | | 54,555.00 |
| | | ప్రావిడెన్ట్ ఫండ్ 13.61% | | | 7,20,309.00 |
| | | | | | 64,89,510.00 |
| | | **మొత్తము** | | | **64.90 లక్షలు** |

కావలసిన మొత్తము రూ.64,89,510.00 = రూ.64.90 లక్షలు

పైన తెలుపబడిన కాంట్రాక్టు వర్కర్ల మంజూరు ది.31-03-2014 తేదీతో ముగియుచున్నందున, నీటి సరఫరా మరియు భూగర్భ మురుగు నీటి పారుదల నిర్వహణ మరియు మరమ్మత్తుల కొరకు కాంట్రాక్టు వర్కర్ల వేతనములు ది.01-04-2014 నుండి 31-03-2015 వరకు సుమారు రూ.64.90 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు వ్యయము రూ.64.90 లక్షలు మంజూరు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఇ.ఇ-III-114577/2014)

7/273- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-3 పరిధిలో నీటి సరఫరా కొరకు 19 పంపు హౌస్‌లను, భూగర్భ మురుగు నీటి పారుదల కొరకు 17 పంపింగ్ స్టేషన్‌ల నిర్వహణ మరియు మరమ్మత్తుల కొరకు ఈ క్రింది తెలిపిన విధముగా కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుకొనుచున్నాము.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | 01-04-2014 నుండి 31-03-2015 వరకు | దినమునకు నిర్ణయించ బడిన వేతనము | అంచనా మొత్తము రూ. పై. |
|---|---|---|---|---|---|
| 1 | III | వాటర్ సప్లై అండ్ యు.జి.డి. పంప్ హౌస్‌లు ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్ కొరకు (అన్-స్కిల్డ్) వర్కర్లు - 365 దినములు | 41 మంది | 257.70 | 38,56,481.00 |
| 2 | | ఎలక్ట్రీషియన్స్ (స్కిల్డ్) - 365 దినములు | 18 మంది | 317.30 | 20,84,661.00 |
| 3 | | ఇ.యస్.ఐ. @ 4.75% | | | 2,82,204.00 |
| 4 | | లేబర్ సెస్ 1% | | | 59,411.00 |
| 5 | | ప్రావిడెన్ట్ ఫండ్ 13.61% | | | 7,32,728.00 |
| | | | | | **70,15,486.00** |
| | | **మొత్తము** | | | **70.15 లక్షలు** |

కావలసిన మొత్తము రూ.70,15,486.00 = రూ.70.15 లక్షలు

పైన తెలుపబడిన కాంట్రాక్టు వర్కర్ల మంజూరు ది.31-03-2014 తేదీతో ముగియుచున్నది, నీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల నిర్వహణ కొరకు కాంట్రాక్టు వర్కర్ల వేతనములు ది.01-04-2014 నుండి 31-03-2015 వరకు సుమారు రూ.70.15 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు వ్యయము రూ.70.15 లక్షలు మంజూరు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఇ.ఇ-III-114578 / 2014)

8/274 - సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-3 నీటి సరఫరా మరియు భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసుల నిర్వహణ కొరకు స్థాయీ సంఘము వారు మంజూరు చేసిన కాలము ది.31-03-2014తో ముగియనున్నది. కనుక అధికారుల సూచన మేరకు ఏప్రియల్, 2014 నుండి మార్చి, 2015 వరకు అంచనా తయారుచేసి ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది.

సర్కిల్-2 పరిధిలో జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. పథకంలో అనేక మంచినీటి రిజర్వాయర్లు, పైపు లైన్లు, భూగర్భ మురుగునీటి పారుదల పైపు లైన్లు ఏర్పాటు చేయడమైనది. ఈ రిజర్వాయర్ల నందు 3 షిఫ్టులలో సిబ్బందిని నియమించుటకు మరియు పైపులు రిపేరు చేయుటకు సిబ్బంది కావలసియున్నది. కావున సర్కిల్-2 పరిధిలోని మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల నిర్వహణ కొరకు మరియు సివిల్ వర్క్ ఇన్స్పెక్టర్లు ఈ క్రింది విదముగా కాంట్రాక్ట్ వర్కర్ల సేవలు అవసరమై వున్నది.

| క్రమ సంఖ్య | పని వివరము | కాంట్రాక్ట్ లేబర్ సంఖ్య | రోజులు | రేటు రూ. పై. | సంవత్సరమునకు అగు మొత్తము రూ. పై. |
|---|---|---|---|---|---|
| 1 | స్కిల్డ్ | 2 | 365 | 317.30 | 231629.00 |
| 2 | అన్-స్కిల్డ్ | 57 | 365 | 257.70 | 5361448.50 |
| 3 | మొత్తము | 59 | | | 5593077.50 |
| ఇ.యస్.ఐ. నిమిత్తము @ 4.75% | | | | | 265671.18 |
| ఇ.పి.ఎఫ్. నిమిత్తము @ 13.61% | | | | | 761217.85 |
| లేబర్ సెస్ @ 1% | | | | | 55930.78 |
| **మొత్తము** | | | | | 6675897.30 |

12 నెలలకు కావలసిన మొత్తము రూ.66,75,897.30 = రూ.66.76 లక్షలు

సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-3 నీటి సరఫరా మరియు భుగర్భ మురుగునీటి పారుదల నిర్వహణ కొరకు 57 నెం.ల మజ్దూర్లు మరియు 2 నెం. స్కిల్డ్ కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుటకుగాను వారి వేతనములు ఏప్రియల్, 2014 నుండి మార్చి, 2015 వరకు 12 నెలలకు షుమారు రూ.66.76 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు అగు వ్యయము రూ.66.76 లక్షలు మంజూరు చేయుటకు మరియు కార్మికులకు నిర్ణయించబడిన కనీస వేతనం అమలు చేయునట్లు ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఇ11-156158-I / 2014)

9/275 - సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-4 నీటి సరఫరా మరియు భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసుల నిర్వహణ కొరకు స్థాయీ సంఘము వారు మంజూరు చేసిన కాలము ది.31-03-2014తో ముగియనున్నది. కనుక అధికారుల సూచన మేరకు ఏప్రియల్, 2014 నుండి మార్చి, 2015 వరకు అంచనా తయారుచేసి ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది.

సర్కిల్-2 పరిధిలో జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. పథకంలో అనేక మంచినీటి రిజర్వాయర్లు, పైపు లైన్లు, భూగర్భ మురుగునీటి పారుదల పైపు లైన్లు ఏర్పాటు చేయడమైనది. ఈ రిజర్వాయర్ల నందు 3 షిఫ్టులలో సిబ్బందిని నియమించుటకు మరియు పైపులు రిపేరు చేయుటకు సిబ్బంది కావలసియున్నది. కావున సర్కిల్-2 పరిధిలోని మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల నిర్వహణ కొరకు మరియు సివిల్ వర్క్సు ఇన్స్పెక్టర్లు ఈ క్రింది విధముగా కాంట్రాక్ట్ వర్కర్ల సేవలు అవసరమై వున్నది.

| క్రమ సంఖ్య | పని వివరము | కాంట్రాక్ట్ లేబర్ సంఖ్య | రోజులు | రేటు రూ. పై. | సంవత్సరమునకు అగు మొత్తము రూ. పై. |
|---|---|---|---|---|---|
| 1 | స్కిల్డ్ | 1 | 365 | 317.30 | 115814.50 |
| 2 | అన్-స్కిల్డ్ | 70 | 365 | 257.70 | 6584235.00 |
| 3 | మొత్తము | 71 | | | 6700049.50 |
| ఇ.యస్.ఐ. నిమిత్తము @ 4.75% | | | | | 318252.35 |
| ఇ.పి.ఎఫ్. నిమిత్తము @ 13.61% | | | | | 911878.74 |
| లేబర్ సెస్ @ 1% | | | | | 67000.50 |
| **మొత్తము** | | | | | 7997179.08 |

12 నెలలకు కావలసిన మొత్తము రూ.79,97,179.08 = రూ.79.97 లక్షలు

సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-4 నీటి సరఫరా మరియు భుగర్భ మురుగునీటి పారుదల నిర్వహణ కొరకు 70 నెం.ల మజ్దూర్లు మరియు 1 నెం. స్కిల్డ్ కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుటకుగాను వారి వేతనములు ఏప్రియల్, 2014 నుండి మార్చి, 2015 వరకు 12 నెలలకు షుమారు రూ.79.97 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు అగు వ్యయము రూ.79.97 లక్షలు మంజూరు చేయుటకు మరియు కార్మికులకు నిర్ణయించబడిన కనీస వేతనం అమలు చేయునట్లు ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఇ11-156158-II / 2014)

10/276- విజయవాడ పటమట పంట కాలువ రోడ్డు నుండి గురునానక్ నగర్ మెయిన్ రోడ్డునకు కలుపు 80 అడుగుల మాస్టరు ప్లాను రోడ్డు ఏర్పాటు చేయు నిమిత్తము శ్రీమతి యం.అమిత మరియు 8 మంది ఇతరులు వారికి చెందిన స్థలము 520 చ.గ.లు ఉచితముగా ఇచ్చుటకు మరియు 1560 చ.గ.లకు గాను నష్ట పరిహారముగా స్థల మార్పిడి చేయు పద్ధతి పై కౌన్సిలు తీర్మానము నెం: 265, తేది: 03-12-1998 అనుసరించి స్వాధీనము చేసుకొనడమైనది. భూమి యజమానులు గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో W.P.No: 20774/2010 గల దావాను నగరపాలక సంస్థ పై నష్ట పరిహారము విషయము వేసినారు. సదరు దావా జరుగుతున్న సమయములో స్థల యజమానులతో ది.23-10-2010వ తేదీన జరిగిన సమావేశములో ఒక మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్‌నకు అంగీకరించడమైనది మరియు భూమి యజమానులకు ఇవ్వవలసిన 1560 చ.గ.ల స్థలము బదులు 1291.81 చ.గ.ల విస్తీర్ణము గల మూడు స్థలములుగా స్వాధీనము చేసి యున్నందున, కోర్టు వారు సదరు దావాలో ఒప్పంద పత్రము నందలి అంశములు పూర్తి చేయు విషయమై పిటీషనుదారులకు స్వేచ్ఛను కల్పిస్తూ సదరు దావా డిస్పోస్ చేయడమైనది.

కాగా భూ యజమానులు, సదరు MoU నందు పేర్కొనబడిన అంశములు పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, అప్పటి వరకూ వారి స్థలములో రోడ్డు వేయరాదని కోరుతూ, మరల W.P.No: 26742/2012 ద్వారా గౌరవనీయ హైకోర్టు నందు దావా వేసియున్నారు.

పిటీషనుదారులు కోరిన విధముగా సదరు విషయమును శాశ్వతముగా పరిష్కరించుటకు గాను, వారికి ఈ క్రింది తెలిపిన విధముగా TDR బాండ్లు మంజూరు చేయడమైనది.

1) 660.80 చ.గ.ల బాండు1:2 నిష్పత్తిలో మార్కెట్టు విలువ తేడాల ప్రకారము మరియు స్థలము విస్తీర్ణము నందలి తేడాల ప్రకారము మంజూరు చేయడమైనది.

2) 540 చ.గ.ల బాండు 1:1 నిష్పత్తిలో భూమి యజమానులు మంజూరు కాబడిన ప్లానులో చూపిన అదనపు అంతస్తు నిర్మించనందున, మంజూరు చేయడమైనది.

కాగా సదరు బాండ్లు స్వీకరించిననూ, గౌరవనీయ హైకోర్టు నందు వేసిన దావా W.P. No.26742/2012ను ఉపసంహరించుకొని యుండలేదు మరియు MOU నందలి మిగిలిన రెండు విషయములు అనగా భవన నిర్మాణ ఫీజులు వాపసు చేయుట మరియు సదరు రోడ్డునకు NSM & KPR రోడ్డుగా నామకరణము చేయవలసినదిగా కోరుచూ ది.08-01-2014న శ్రీ కె.పి.రావు, శ్రీమతి యం.అమిత మరియు ఇతరుల తరపున జి.పి.ఏ.హోల్డరు శ్రీ కె.పి.రావు, విజయవాడ వారు అర్జీ దాఖలు చేసియున్నారు.

1) భవన నిర్మాణ ఫీజులు వాపసు చేయు విషయమై స్థాయీ సంఘము వారు అనుమతి కొరకు ప్రతిపాదనలు విడిగా సమర్పించబడినవి.

2) సదరు రోడ్డునకు నల్లూరి సరస్వతమ్మ మరియు కె.పి.రావు రోడ్డుగా నామకరణము చేయవలసినదిగా కోరిన అంశము పై సదరు MOU నందలి 10వ అయిటమ్ నందు ఫన్ టైమ్స్ రోడ్డునకు నల్లూరి సరస్వతమ్మ రోడ్డుగా నామకరణము చేయవలసినదిగా కోరబడినది. అందుపై పూర్వపు కౌన్సిలు తీర్మానములు పరిశీలించిన పిదప తగు చర్య తీసుకొనబడునని అంగీకరించబడినది.

పై రెండు అంశములు పరిష్కరించిన యెడల కోర్టులో పెండింగులో ఉన్న సదరు దావాను వెంటనే ఉపసంహరించుకొనుటకు సిద్ధముగా ఉన్నారని తెలియపరచియున్నారు.

కాగా, అర్జీదారులు తమ విలువైన స్థలమును రోడ్డు ఏర్పాటు నిమిత్తము కార్పోరేషనుకు స్వాధీనము చేసియున్నందున, ఈ క్రింది నిబంధనలతో సదరు రోడ్డుకు MoU ప్రకారము నల్లూరి సరస్వతమ్మ రోడ్డుగా నామకరణము చేయు విషయమై కౌన్సిలు వారి దృష్టికి ఉంచనగును.

1) అర్జీదారులు సదరు రోడ్డుకు స్థలము స్వాధీనము చేసిన విషయము మరియు నష్ట పరిహారము విషయమై ఏదేని కోర్టులలో ఉన్న అన్ని దావాలను ఉపసంహరించు కొనవలయును.

సదరు పేరు మార్పు చేయు విషయమై ఎటువంటి కౌన్సిలు తీర్మానములు జరిగియుండలేదు. మరియు ఆర్.టి.సి.కాలనీ సొసైటీ మెంబర్లు, టీచర్స్ కాలనీ వారి నుండి ప్రస్తుతము ఉన్న ఫన్ టైమ్స్ రోడ్డు పేరును మార్పుచేయరాదని వారు సదరు రోడ్డు నిర్మాణపు వ్యయము నందు 30 శాతము అనగా రూ.22,00,000/- చెల్లించినామని తెలుపుచూ అర్జీని సమర్పించియున్నారు.

అందుపై సదరు విషయమును శాశ్వతముగా పరిష్కరించుటకు గాను, సదరు రోడ్డు పేరును మార్పు చేయు విషయము నందు తగు నిర్ణయము తీసుకొను నిమిత్తము కౌన్సిలు వారి ముందు ఉంచగా, కౌన్సిలు వారు తమ తీర్మానము నెం: 260 తేది: 28-02-2014 గల తీర్మానములో సంబంధిత వ్యక్తులతో సంప్రదింపులు జరిపిన పిదప పూర్తి సమాచారముతో తదుపరి సమావేశముందుచ వలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై సంబంధిత వ్యక్తులతో సంప్రదింపులు జరుపగా, MoU లోని 8వ పాయింటు ప్రకారము రూ.7.90 లక్షల రూపాయల ఫీజునకు అంగీకరించుచున్నట్లు, 10వ పాయింటు ప్రకారము రోడ్డు పేరు పెట్టుటకు మరియు కోర్టులో పెండింగులో ఉన్న దావాను ఉపసంహరించుకొనుచున్నానని అఫిడవిట్ ఇచ్చియున్నారు.

కావున పై అంశముపై తగు నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిలు వారి ముందు ఉంచుతూ వ్రాయబడిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.జి2-101440/2013)

సెక్రటరీ ఇన్‌చార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.
నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**ది.26-03-2014న జరుగు కౌన్సిల్ సమావేశములో ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అదనపు అంశములు.**

1/277- 13వ ఆర్థిక మండలి నిధుల సహాయముతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ, హైదరాబాద్, డైరెక్టర్ జనరల్ వారి డి.ఓ. లేఖ నెం.8891/B1/VMC-2010, తేది: 13-03-2014 ద్వారా పంపించబడిన అగ్ని ప్రమాద ఉపశమన ప్రణాళిక ఆర్థిక సం.ము 2014-15నకు 228.19 లక్షలతో తయారుచేసి విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ వారిచే అనుమతి పొంది తిరిగి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గెజిట్ ద్వారా విడుదల చేయుటకు పంపించబడినది.

ఈ పైన పొందుపర్చబడిన ప్రణాళిక ద్వారా కొనుగోలుచేసి మరియు విజయవాడ నగరపాలక సంస్థ పరిదిలో నూతన భవనముల నిర్మాణము కొరకు కేటాయించబడిన నిధుల వివరములు ఈ క్రింది విధముగా తెలుపబడినవి:

| Sl. No. | Name of the Item | No.of Units | Unit cost Rs. In Lakhs | Total cost Rs. In Lakhs |
|---|---|---|---|---|
| 1. | Flood rescue equipment with mobility vehicle four wheelers | 03 Nos. | 25.00 | 75.00 |
| 2. | Fire Station building and infrastructure | 03 Nos. | 47.72 | 143.16 |
| | Sub-Total (Fire Service Department) | | | **218.16** |
| 3. | Fire Prevention Wing (VMC Vijayawada) Public awareness materials | | | **10.03** |
| | **Grand Total** | | | **228.19** |

కావున, పైన పొందుపరచిన ప్రణాళిక కౌన్సిల్ వారి నిర్ణయమునకు వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.నెం.72/యఫ్.పి.డబ్ల్యు./వి.యం.సి./2014)

2/278 - ప్రస్తుతం విజయవాడ నగరము అత్యంత వేగముగా పురోభివృద్ధి సాధించుచున్నందున వివిధ రకముల రవాణా వాహనములు విపరీతముగా పెరిగిన దృష్ట్యా నగరములోని అనేక ప్రధాన రోడ్లలో వాహనముల రద్దీ పెరుగుట వలన మరియు ప్రస్తుత ట్రాఫిక్ సిగ్నల్స్ సరిగా పనిచేయకపోవుట వలన నగర పోలీస్ శాఖ ఇబ్బందులు ఎదుర్కొనుచున్నది. ఈ ఇబ్బందులను అధిగమించుటకు పరిష్కారముగా నగరములోని 54 కూడళ్ళ యందు ఆధునిక సౌర విద్యుత్ ఆధారిత ట్రాఫిక్ నియంత్రణ సూచికలను మరియు సాంకేతిక పద్దతిలో దృశ్య చిత్రీకరణ వ్యవస్థను ఏర్పాటు చేయవలసినదిగా సూచిక ఒకటి ద్వారా నగర పోలీస్ శాఖ వారు విజయవాడ నగరపాలక సంస్థను అభ్యర్థించియున్నారు.

ఈ ఆధునిక సౌర విద్యుత్ ఆధారిత ట్రాఫిక్ నియంత్రణ సూచికలను (ట్రాఫిక్ సిగ్నల్స్) మరియు దృశ్య చిత్రీకరణ వ్యవస్థ (ట్రాఫిక్ సర్వీయలన్స్) ద్వారా పోలీస్ శాఖ వారికి ట్రాఫిక్ నియంత్రణ మరియు నగర భద్రత గూర్చి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొనుటకు ఉపయుక్తకరముగా ఉండునని భావించి తదనుగుణముగా చర్యలు తీసుకొనుటకు విజయవాడ నగరపాలక సంస్థ వారు, ఈ వ్యవస్థ వరంగల్, నిజామాబాద్, హైదరాబాదు, విశాఖపట్నం మొదలగు నగరములందు అమలులో ఉన్నందున విజయవాడ నగరములో కూడా నిర్మించు, నిర్వహించు మరియు బదిలీ ప్రాతిపదికన ఏర్పాటు చేయుటకు సూచిక రెండు ద్వారా కౌన్సిల్ ప్రియాంబుల్ ఆమోదించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి అనుమతి కొరకు లేఖ పంపడమైనది.

రాష్ట్ర ప్రభుత్వ, పట్టణ మరియు పురపాలక శాఖ అభివృద్ధి డిపార్టుమెంట్, ఆంధ్రప్రదేశ్ వారు సూచిక మూడు ద్వారా బూట్ పద్ధతి ద్వారా నిర్వహణ కొరకు టెండర్లు పిలుచుటకు అనుమతించినారు. ఫిబ్రవరి నందు బూట్ పద్ధతి ద్వారా నిర్వహణ కొరకు టెండర్లు పిలుచుట జరిగినది. దాని యందు టెండరు దాఖలు చేయుటకు ఆఖరు తేది ఫిబ్రవరి 24న నాలుగు బిడ్‌లు వచ్చినవి.

అందు రెండు బిడ్‌లు నిబంధనల మేరకు లేకపోవుట వలన తిరస్కరణకు గురి కాబడినవి. మిగిలిన రెండు బిడ్‌లలో మెస్సర్సు ప్రకాశ్ ఆర్ట్సు, విజయవాడ వారు, జాయింట్ వెంచర్‌గా, నిర్ధారిత 54 జంక్షన్‌లకుగాను (27 శాతం) 15 జంక్షనులలో మాత్రమే ఎడ్వర్టైజ్‌మెంట్ చేసుకొనుటకుగాను (ఎల్-1) రెండవ బిడ్డరుదారుడు అయిన మెస్సర్సు స్టాన్ పవర్, హైదరాబాదు వారు (48.5 శాతం) సుమారుగా 26 జంక్షన్‌లు ఎడ్వర్టైజ్‌మెంట్ చేసుకొనుటకు టెండరు వేసియున్నారు.

ఈ వ్యవస్థ వలన, మొత్తము 54 జంక్షనులలో సర్వే లైన్స్ మరియు సిగ్నల్స్ వ్యవస్థ బిడ్డర్ చేత ఏర్పాటు చేసి అందులో 15 జంక్షన్లకు మాత్రమే వారి ఎడ్వర్టైజ్‌మెంట్ హక్కులు నగరపాలక సంస్థ నిబంధనల మేరకు ఇవ్వబడి మిగిలిన 39 జంక్షన్‌లు నగరపాలక సంస్థ ద్వారా కేటాయించుటకు వీలుకలుగుతూ, పెరుగుతున్న రవాణా అవసరములు మరియు భద్రత దృష్ట్యా ట్రాఫిక్ క్రమబద్ధీకరించుటకు ట్రాఫిక్ పోలీసు వారికి దోహదపడును.

అన్ని విషయములు పరిగణలోకి తీసుకొన్న పిదప మెసర్సు ప్రకాష్ ఆర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ వారు నిబంధనల ప్రకారము ఎడ్వర్టైజ్‌మెంట్ కొరకు తక్కువ జంక్షన్‌లు అనగా 54 జంక్షనులగాను 15 జంక్షన్‌లు కోరియున్నందున సదరు బిడ్‌ను ఆమోదము కొరకు మరియు విజయవాడ నగరపాలక సంస్థ, నగర పోలీసు శాఖ మరియు ఎల్ 1 బిడ్డరు అయిన మెస్సర్సు ప్రకాష్ ఆర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఒక అవగాహన ఒప్పందము కుదుర్చుకొని, నగర ట్రాఫిక్ సిగ్నల్స్ వ్యవస్థ మరియు సర్వే లైన్సు వ్యవస్థను (బూట్ పద్ధతి ద్వారా) అభివృద్ధిపరచి 7 సంవత్సరములు నిర్వహించుటకు మరియు నగర భద్రతా వ్యవస్థ పెంపొందించుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ప్రతిపాదన ఆమోదము కొరకు సమర్పించటమైనది మరియు కౌన్సిల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ, పట్టణ మరియు పురపాలక శాఖ అభివృద్ధి డిపార్ట్‌మెంట్‌కు తెలియపరచుటకు మరియు ఆమోదము కోరడమైనది. (ఆర్.సి.ఇ3-151717 / 12).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.
నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

## పు ర ప రి పా ల నా శా ఖ

శ్రీ టి. రామగోపాల్,
సూపరింటెండెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

ఆర్యా,

విషయము:- కౌన్సిల్ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

ది.26-03-2014 న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ ఇన్‌ఛార్జి.

నకలు:- అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
,, కమీషనరు గారికి.

## <u>తేది: 26-03-2014న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు</u>

1/267 నుండి 9/275 వరకు - ఆమోదించడమైనది.

10/276 - ఆమోదించడమైనది మరియు కోర్టులో పెండింగ్‌లో వున్న దావాను ఉపసంహరించుకొని అఫిడవిట్ దాఖలుపరచిన పిదప పేరు పెట్టుట ఖరారు చేయబడునని తీర్మానించడమైనది.

11/277 మరియు 12/278 - ఆమోదించడమైనది.

సం./- టి.రామగోపాల్,
సూపరింటెండెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- ఎం. రఘునందనరావు,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //